


2015 జనవరి 16

## ప్రభువు లేదా యజమానితో ఒక ట్రస్టీ యొక్క ఆత్మిక సంభాషణ

### స్మృతికి రావలసిన మొదటి విషయము

నేను నా కళ్ళు తెరిచిన మొదటి క్షణం, నేను ఒక ఆత్మ అని భావిస్తాను: నేను మధురమైన ఇంటి నుంచి, ఈ ప్రపంచానికి ప్రకాశం యొక్క వెలుగులు ఇవ్వడానికి వచ్చాను.

### నేను ఎవరు?

నేను ట్రస్టీ ఆత్మను. బాబా నాకు తనువు, మనస్సు, ధనం మరియు సమయం విశేష కార్యంలో ఉపయోగించడానికి లోన్ గా ఇచ్చారు. నేనైతే కేవలం వీటికి ట్రస్టీని, యజమానిని కాదు.

### నేను ఎవరికి చెందుతాను?

బాబా తో ఆత్మ యొక్క సంభాషణ:

మధురమైన బాబా.. గుడ్ మోర్నింగ్..

మీరు నన్ను ఎక్కడ కూర్చోపెడితే, అత్మనైన నేను అక్కడ కూర్చుంటాను. మీరు ఏదైతే చెబుతారో, దానినే కర్మగా చేస్తాను. బాబా.. మీతో నాకు మధురమైన ఆత్మిక

సంబంధం ఉంది. ఈ సంబంధంలో ఎలాంటి కర్మ ఖాతా యొక్క బంధనము లేదు.

అత్మతో బాబా యొక్క సంభాషణ:

మధురమైన పిల్లవాడా..లేచి నాతో కుర్చో...

ఎప్పుడైతే నీవు అన్నీ బాబాకి ఇచ్చేస్తావో, అప్పుడు నీవు మరజీవాగా తయారవుతావు మరియు పునర్జన్మ లభిస్తుంది. ఈ దివ్యమైన కొత్త జన్మను, ఇంకే ఇతర జన్మలతో పోల్చలేవు. ఈ జన్మలో

నీవు పూర్తి స్వతంత్రుడివి మరియు ఎవరి అధీనంలో లేవు. ఇప్పుడు నీకు ఈ తనువు ,ఈ సేవ,ఈ గుణాలు,ఈ శక్తులు లోన్ లో లభించాయి అనే స్మృతి కలిగినప్పుడు మరియు ఒక్క సెకండ్ లో ఎగరగలుగుతావు. మధురమైన పిల్లవాడా.. "ఇది కర్మ బంధన", "ఇది పాత ప్రపంచపు బంధన","ఇది ఫలానా గ్రూప్ లో ఉండే బంధన" అంటూ ఇలా రకరకాలా 'వల'లను వ్యాపింపచేయకు. నీవు స్వయంగా ఇలాంటి వలలను తయారుచేసి, అందులో చిక్కుకొంటావు మరియు వాటినుండి విడిపించమని బాబాను పిలుస్తావు."బాబా.. నన్ను విడిపించండి, నన్ను విడిపించండి అని". బాబా అంటారు, నీవు స్వతంత్రుడివి, "విడిచిపెడితే తొలగిపోతాయి".

ప్రేరణ పొందుట:

నా మనస్సులో భౌతిక అలోచలను తీసివేసి.. మనస్సును శాంతి సాగరుడైన.. బాబా మీద ఏకాగ్రం చేస్తాను... బాబా నుంచి సేవ కొరకు పవిత్రమైన, ప్రేరణ కలిగించే సంకల్పాలను పొందుతున్నాను.

బాబా నుంచి వరదానములను పొందుట:

సూక్ష్మ వతనంలో నా ఫరిస్తా స్వరూపాన్ని ధారణ చేస్తున్నాను.. బాబా యొక్క ప్రియమైన, పవిత్రమైన మరియు శక్తివంతమైన దృష్టి ద్వారా బాబా నాకు వరదానాలు ఇస్తున్నారు.

జ్ఞాపకం అనే ఇంద్రజాల మంత్రంతో నీవు ఏది కావాలంటే అది పొందగలుగుతావు. ఈ మంత్రాన్ని ఎల్లపుడూ స్మృతిలో ఉంచుకొని, నీవు సర్వ సిద్ధులని ప్రాప్తించుకుంటావు మరియు నీ సుందరమైన భవిష్యత్తును నీవు ఊహించాను కూడా ఊహించలేవు, అలాంటి భవిష్యత్తుకి అధికారిగా తయారవుతున్నావు.

బేహద్ సూక్ష సేవ (చివరి 15 నిమిషాలు..)

నేను పై వరదానాన్ని దాతగా అయ్యి ఈ ప్రపంచానికి ఇస్తున్నాను. నేను ఈ వరదానాన్ని బాబా నుంచి తీసుకుని ఈ మొత్తం ప్రపంచానికి నా శుభ సంకల్పాలతో బహుమతి రూపములో ఇస్తున్నాను... నా ఫరిస్తా స్వరూపంలో ఈ భూప్రపంచాన్ని చుట్టి వస్తూ ఆత్మలందరికి ఈ వరదానాన్ని ఇస్తున్నాను.

నిద్రకు ఉపక్రమించే ముందు:

నేను శబ్దానికి అతీతమైన స్తితిలో స్తితమౌతున్నాను. ఈ రోజు నేను మానసికంగా కాని, భౌతికంగా కాని ఎవరికీ ఆకర్షితం కాలేదు కదా అని పరిశీలించుకుంటున్నాను. నేను ఎవరితోనైన అగౌరవంగా ప్రవర్తించానా? అని చెక్ చేసుకుంటున్నాను. ఒక వేళ అలా చేసి వుంటే బాబాకి చెబుతున్నాను. ఏవైనా భౌతిక ఆకర్షణలకు లేదా స్వార్ధ ప్రయోజనాలకు లోను కాలేదు కదా? ఈ రోజు నేను చేసిన కర్మలను చార్ట్ లో రాసి 30 నిమిషాల యోగం ద్వారా ఆ కర్మల యొక్క ప్రభావాన్ని తొలగిస్తున్నాను. నేను శుద్ధమైన మరియు నిర్మలమైన హృదయంతో నిద్రిస్తాను.